RNI:TS-28-0030298

# తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 236 బుధవారం, సెప్టెంబర్ 09, 2026, పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలీ న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### వడోదరలో రూ.35వేల కోట్ల ప్రాజెక్టులకు

# ప్రధాని మోదీ శ్రీకారం!

**వడోదర/నవసారి(గుజరాత్)సెప్టెంబర్ 8:** ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ పర్యటనలో భాగంగా ఇవాళ (మంగళవారం) వడోదరలో రూ. 35,000 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి దేశానికి అంకితం చేశారు. అనంతరం నవసారిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, అధికారం, వ్యవస్థలు, హోదాలు కేవలం ప్రజాసేవ కోసమేనని స్పష్టం చేశారు. సేవా దృక్పథమే బీజేపీ బలం: అధికారంలో ఉన్నామనే అహంకారం కాకుండా నిరంతరం ప్రజలకు సేవ చేయడమే బీజేపీ శ్రేణుల ప్రధాన సూత్రమని ప్రధాని ప్రశంసించారు. తమ పార్టీ కార్యకర్తలకు 'విశ్రాంతి అనేది నిషిద్ధం' అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, అది అనునిత్యం ఆచరించే జీవిత విధానమని పేర్కొన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే శాశ్వత మార్పు: నవసారి జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో జరుగుతున్న



పారిశుధ్య కార్యక్రమాలను ప్రధాని కొనియాడారు. సాధారణ పౌరుల భాగస్వామ్యంతో వచ్చే మార్పు మాత్రమే శాశ్వతంగా ఉంటుందని, అది సమాజంలో నూతన విశ్వాసాన్ని నింపుతుందని అన్నారు. పోషకాహార లోపం, టీబీ రహిత జిల్లాగా నవసారి నవసారిని పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న కృషిని ప్రశంసిస్తూ.. 'ఒక జిల్లాను పోషకాహార లోపం లేకుండా చేయడం అనేది ఓట్ల కంటే లక్షల రెట్లు శక్తివంతమైన తల్లుల, కుటుంబాల ఆశీస్సులను అందిస్తుంది' అని అన్నారు. అలాగే క్షయ రహితంగా జిల్లాను మార్చడం ద్వారా రాబోయే భావి తరాల సంక్షేమానికి పునాది వేస్తున్నారని బీజేపీ కార్యకర్తలను అభినందించారు. 'అబద్ధాల హోరు కంటే యువత స్వరం మిన్న'కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఛాత్రోన్ కీ గూంజ్' విద్యార్థి విజ్ఞప్తి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇవాళ గుజరాత్‌లోని వడోదరలో నిర్వహించిన 'నమో ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన, 'అబద్ధాల హోరు' (జూత్ కీ గూంజ్) కంటే భారతీయ యువత స్వరం, వారి ఆకాంక్షలే గెలుస్తాయని స్పష్టం చేశారు. తాను గుజరాత్ ముఖ్య మంత్రిగా ఉన్న తొలి రోజులను తిరిగినట్లు చెప్పారు.

### ఇద్దరు ఎమ్మెల్సీలపై చర్యలకు అసెంబ్లీలో తీర్మానం..

# తీవ్ర హెచ్చరిక!



**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పైన నిన్న అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపైన చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు శాసనసభలో మంత్రి దామోదర రాజనర్సింహ కీలక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలు, అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ నేతల ప్రవర్తన పైన అధికార పక్షం తీవ్రంగా స్పందించింది. కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్‌మంత్రి దామోదర రాజనర్సింహ ఈ మేరకు సభలో ప్రవేశపెట్టిన తీర్మానంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇద్దరు ఎమ్మెల్సీలపై సభ తరపున కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ సభ్యులు, నేతలు ప్రవర్తించిన తీరుపై విపక్షనేత కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సభలో మాట్లాడుతూ మంత్రి, ఎస్సీల చరిత్ర కేవలం ఒక వర్గానికి సంబంధించినది కాదని, అది జాతి ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. దళిత సమాజాన్ని, యువతను తక్కువగా అంచనా వెయ్యొద్దు: మంత్రి హెచ్చరికమాకు అవమానాలు, పోరాటాలు కొత్తకాదన్నారు. దళితుల చరిత్ర అంటే పోరాటాల చరిత్ర, ఆత్మగౌరవ చరిత్ర అని పేర్కొన్నారు.

### ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు

## వాణిజ్యాన్ని పెంచాలని నిర్ణయించాం

**: మంత్రి ఉత్తమ్**



**ఢిల్లీ, సెప్టెంబర్ 8 :** ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు, వాణిజ్యాన్ని పెంచాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆ దేశ క్యాబినెట్ సభ్యుడు ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్‌తో మంత్రి ఉత్తమ్ ఈరోజు (మంగళవారం) సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులను పెంచడంతోపాటు తెలంగాణ -- ఫిలిప్పీన్స్ మధ్య వాణిజ్యాన్ని మరింత విస్తరించే అవకాశాలపై ఇరువురు మాట్లాడారు. భారతదేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా ఉందని మంత్రి ఉత్తమ్ వివరించారు. భారీ పరిమాణంలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, ఆధునిక రైస్ మిల్లింగ్ వ్యవస్థ, అవసరమైన అనుభవం తెలంగాణకు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ నుంచి బియ్యం దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై కార్యదర్శి లారెల్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ నుంచి మరింత పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

# గౌరవ సభను కౌరవ సభగా మార్చుతున్నారు

**: మాజీ మంత్రి హరీశ్ రావు**



**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్ అని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే హామీలు నెరవేర్చుతామన్నారని, వెయ్యి రోజుల పాలన పూర్తయినా 6 గ్యారంటీలను అమలు చేయలేదన్నారు. హామీలు అమలు చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు సహా అందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ తీరుతో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు, ఉద్యోగాలు రాక నిరుద్యోగులు బాధపడుతున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ కాస్తా జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మారిందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ నిరంకుశ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, హామీలపై వారికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. 24 గంటల విద్యుత్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నిలదీశారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రజాస్వామ్యం ఎక్కడుంది? అంటూ మాజీ మంత్రి సూటిగా ప్రశ్నించారు.

అసెంబ్లీ ఎదుట తమ మహిళా ఎమ్మెల్యేల గొంతు నొక్కిన దృశ్యాలను అందరూ చూశారని హరీశ్ రావు పేర్కొన్నారు. అన్యాయం జరిగిన మహిళా ఎమ్మెల్యేలపైనే తిరిగి కేసులు పెడుతున్నారని నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శాసనసభలో చర్చ జరగకుండా డ్రామాలు చేస్తున్నారని, గౌరవ సభను కౌరవ సభగా మార్చుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు.

### బీఆర్ఎస్ దాడిలో గాయపడ్డ మహిళా

## పోలీసులకు మంత్రి సీతక్క పరామర్శ



**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద నిన్న(సోమవారం) బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులను మంత్రి సీతక్క పరామర్శించారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను మంత్రికి మహిళా పోలీసు అధికారులు వివరించారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసభ్యంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అసభ్యంగా తాకారని.. దానికి సంబంధించిన విజువల్స్ చూపించి.. సీతక్కకు మహిళా పోలీసులు ఫిర్యాదు చేశారు. 'మా డ్యూటీలు మేము చేస్తుంటే టీ షర్టులు విసిరేసి మీది మీదికి వచ్చారు.. విధి నిర్వహణలో మేము చాలా ఇబ్బందులు పడ్డాం' అని మహిళా పోలీసులు వివరించారు. తాము అధికారంలోకి వచ్చాక అంతు చూస్తామని బెదిరించారని ఆవేదన చెందారు. తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఫొటోలు, విజువల్స్ చూసి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి డ్యూటీలు చేయాల్సిన అవసరం లేదని కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి వస్తోందని తెలిపారు. ఈ క్రమంలో మహిళా పోలీసులకు మంత్రి ధైర్యం చెప్పారు. 'ధైర్యంగా ఉండండి మా ప్రభుత్వం అండగా ఉంటుంది. మీ డ్యూటీ మీరు చేయండి.

### సీఎం.. అసెంబ్లీ స్పీకర్ కులాన్ని అడ్డుపెట్టుకొని

# రాజకీయం చేస్తున్నారు

**: కేటీఆర్**




**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అనుచిత వ్యాఖ్యలతో రెచ్చిపోయారు. క్రిమినల్ మనస్తత్వం ఉన్న సీఎం తెలంగాణకు ఉండటం దురదృష్టమని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) హైదరాబాద్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేశారని, చీర లాగారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి.. అసెంబ్లీ స్పీకర్ కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లుగా గజ్వేల్‌కి కాంగ్రెస్ గూండాలను, పోలీసులను పంపించారని ఆగ్రహించారు. రేవంత్‌రెడ్డి మనసులో మాటను ఇద్దరు శాసన సభ సభ్యులు మాట్లాడారని చెప్పుకొచ్చారు. 'కేసీఆర్ ఎందుకు చావాలి..? తెలంగాణను అభివృద్ధి చేసినందుకా..?. సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు. చావు ఎవరికైనా వస్తుంది.. అందరి కంటే ముందు కాంగ్రెస్‌కే ఆ చావు వస్తుంది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చెప్పిన మాట తప్పారు.. హామీల అమలు గురించి అందరూ అడుగుతున్నారు. ఇద్దరిని సస్పెండ్ చేస్తారు అట.. నీ జాగీరు కాదు. అసలు టార్గెట్ కేసీఆర్ కాదు.. మీకు హామీల అమలు మీద టార్గెట్ ఉండాలి. మా నాయకుడు దగ్గరకెళ్తుంటే మమ్మల్ని అరెస్ట్ చేశారు. మేము పోలీసు స్టేషన్‌లో ఉంటే కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. తెలంగాణ ప్రజల తరుపున హామీలపై అసెంబ్లీలో అడగమని మా అధినేత చెప్పారని.. కానీ ఈరోజు సమాధానం చెప్పలేక మా ప్రజా ప్రతినిధులపై దాడి చేస్తున్నారు. ప్రజలను రేవంత్‌రెడ్డి లూఠీ చేస్తున్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడా.? అని రాహుల్ గాంధీని నిరుద్యోగులు అడుగుతున్నారు.

### రాగద్వేషాలకు అతీతంగా క్షేత్రస్థాయిలోని

# నాయకులు పనిచేయాలి

**: సీఎం చంద్రబాబు**



**అమరావతి, సెప్టెంబర్ 8 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమి గెలవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొందరు దింపుడు కళ్లెం ఆశతో 'సర్' పైనా, రిజర్వేషన్లపైనా కోర్టులకు వెళ్లారని విమర్శించారు. ఈరోజు (మంగళవారం) మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ నేతలకు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహంపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. మేయర్లు, చైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలని నిర్ణయించామని అన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలనే ఈ ప్రక్రియ చేపట్టామని వెల్లడించారు. బెస్ట్ అభ్యర్థులను నిలిపేలా ప్రతి ఒక్కరం జాగ్రత్త పడాలని సూచించారు. పార్టీకి, ప్రభుత్వానికి నష్టం లేకుండా చూడాలని నిర్దేశించారు. పార్టీకి ప్రభుత్వానికి చెడ్డపేరు లేకుండా అభ్యర్థుల ఎంపిక జరగాలని ఆదేశి ంచారు. ఆయా కమిటీల ద్వారా ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ముందుకెళ్దామని సూచించారు. గెలుపే ధ్యేయంగా పనిచేయటంతో పాటు కూటమిగా బ్యాలెన్సింగ్ జరగాలని మార్గనిర్దేశం చేశారు. విశాఖపట్నం నార్త్ మినహా నియోజకవర్గాలకు ఇన్‌చార్జులను నియమించామని తెలిపారు. రాగద్వేషాలకు అతీతంగా క్షేత్రస్థాయిలోని నాయకులు పనిచేయాలని ఆదేశించారు. పార్టీకి నష్టం కలిగించే ప్రయత్నం చేస్తే సస్పెన్షన్ వేటు పడుతుందని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. మనం అంతా స్ఫూర్తితో కలసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిద్దామని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### హైదరాబాద్ లో త్వరలో

# 24 గంటలూ బస్ సర్వీసులు

**: మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్:** హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. 2010 నాటి జనాభా లెక్కలు, ఓటర్ల సంఖ్యను ఆధారంగా హైదరా బాద్? పరిధిలో 1.34 కోట్ల మంది ఉంటారని అంచనా.. ఇతర రాష్ట్రాల నుంచి భాగ్య నగరానికి ఉపాధి, ఉద్యోగాల కోసం నిత్యం వేలాదిమంది వస్తుంటారు. అందువల్ల హైదరాబాద్ మహా నగరం జనాభా గణనీయంగా పెరుగుతోంది. సిటీలో సాఫ్ట్ వేర్, ఫార్మసీ రంగాలతో పాటు ఇతర రంగాల్లో ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం పొద్దున నుంచి అర్ధరాత్రి వరకూ నగర వాసులు ప్రయాణం చేస్తూనే ఉంటారు. అయితే వారి ప్రయాణానికి అనుకూలంగా బస్సు సర్వీసులు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం అవుతున్న తరుణంలో ఇటీవల సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రాత్రి పూట కూడా బస్సు సర్వీసులను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రత్యేక బస్ సర్వీసులకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని కొత్త రూట్లలో రాత్రిపూట బస్సు సర్వీసులు ప్రారంభించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని అన్నారు.

బుధవారం,
సెప్టెంబర్ 09, 2026
తెలంగాణ డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు..
- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు




**పరిగి, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు,పరిగి పట్టణంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థుల కు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టిం అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడు తున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్ ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పోరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్ మెంట్, షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతీయ సదస్సును జయప్రదం చేయాలి

- దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ మాదిగ



**దోమ, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సెప్టెంబర్ 9, 10 తేదీలలో వరంగల్ మేడారంలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ సదస్సులను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు హాజరయ్యే ప్రతి కార్యకర్త నిర్దేశిత డ్రెస్ కోడ్, సమయపాలన మరియు క్రమశిక్షణకు నూటికి నూరు శాతం కట్టుబడి ఉండాలని, నిబంధనలు పాటించిన వారినే సభా ప్రాంగణంలోకి ఆహ్వానిస్తామని స్పష్టం చేశారు. అలాగే, నూతన మండల కమిటీల ఏర్పాటు ప్రక్రియను వంద శాతం పూర్తి చేసుకొని, అక్టోబర్ 7వ తేదీన అమరావతిలో జరిగే జాతీయ సదస్సును కూడా విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీలతో పాటు ప్రతి అనుబంధ విభాగం యొక్క నూతన నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ?తెలుగు రాష్ట్రాలకు, దక్షిణాదికి మరియు దేశానికి ఒక దిక్సూచిలా మన పోరాటాలను నిర్మిద్దామని, ప్రజా పోరాటాలకు మనమే నేతృత్వం వహిస్తూ రాజకీయ చైతన్యంతో మన శక్తులను సమీకరిద్దామని అన్నారు. సాంఘికంగా, ఆర్థికంగా మరియు మతపరమైన వివక్షతలు, వేధింపులు లేని నవ సమాజ నిర్మాణమే ధ్యేయంగా సాగే ఈ పోరాటంలో అందరం అగ్రభాగాన నిలబడదామని బొంపల్లి వెంకటేష్ మాదిగ పిలుపునిచ్చారు.

# తెలంగాణలో ఫ్యాక్షన్ రాజకీయాలు డైవర్షన్ పాలిటిక్స్




- మహిళా ఎమ్మెల్యేలపై దాడి నీతిమాలిన చర్య..
- భారీ నిరసన.. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత
- కాంగ్రెస్ పై.. పోలీసుల తీరుపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు..

**పరిగి, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షసాధింపు రాజకీయాలు, అప్రజాస్వామిక విధానాలపై పరిగి గడ్డపై గులాబీ శ్రేణులు కదం తొక్కారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన భౌతిక దాడిని, బీఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై జరుగుతున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.పరిగి పట్టణంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం అందజేసి తమ నిరసనను శాంతియుతంగా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులను, ఎమ్మెల్సీలను, కార్యకర్తలను ప్రభుత్వం ఎక్కడికక్కడ అక్రమం గా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాత ఫ్యాక్షన్ రాజకీయాలకు మళ్లీ తెరలేపుతోందని, పాలన చేతకాక రాష్ట్రాన్ని రావణ రాజ్యంలా మార్చాలని కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ప్రశ్నిస్తున్న తరుణంలో వాటిని కప్పిపుచ్చుకోవడానికి నిత్యం డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే ప్రజాస్వామ్య దేవాలయంలో మహిళా ఎమ్మెల్యేలపై భౌతిక దాడులకు పాల్పడి, మహిళా లోకాన్ని అవమానించేలా ప్రవర్తించారని దుయ్యబట్టారు. స్పీకర్ పదవికి, ఆయన కులానికి ఆపాదించి నీచమైన కుళ్ళు రాజకీయాలకు కాంగ్రెస్ నాయకులు ఒడిగట్టారని, వారిని కుర్చీలో కూర్చోబెట్టి తమ స్వార్థం కోసం ఇష్టాను సారంగా మాట్లాడించుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ జాతి నిర్మాత, ఆరాధ్య దైవం కేసీఆర్ పై భౌతిక దాడులకు తెగబడుతూ దిగజారిన రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.




**పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన.. కార్యకర్తల విడుదల..**

నిరసన అనంతరం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అక్రమ అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వెంటనే పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. అక్కడ అదుపులో ఉన్న కార్యకర్తలను పరామర్శించి, ఎస్ఐతో మాట్లాడారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని స్పష్టం చేశారు. అనంతరం ఎస్ఐతో చర్చలు జరిపి కార్యకర్తలను అక్కడి నుండి సురక్షితంగా విడిపించుకుని బయటకు వచ్చారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపైన, పోలీసులు వ్యవహరిస్తున్న శైలిపైన కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం, అరెస్టులు చేయడం పోలీసులకు తగదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కౌన్సిలర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణుల ముందస్తు అరెస్టులు దుర్మార్గం

- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు



**వికారాబాద్, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** మహిళా ఎమ్మెల్యేలు మరియు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై జరిగిన దాడులు, అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పిలుపునిచ్చిన ఆందోళనలను భగ్నం చేయడం అప్రజాస్వామికం.జిల్లావ్యాప్తంగా సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను అర్ధరాత్రి నుండి ముందస్తు అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనం. ?పోలీసులను అడ్డుపెట్టుకుని గొంతు నొక్కాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాదారం సర్పంచ్ బోయిని రాములు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా బోయిని రాములు, మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యేలపై, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై జరుగుతున్న వరుస దాడులను, అప్రజాస్వామిక విధానాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మంగళవారం జిల్లావ్యాప్తంగా చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాలను భగ్నం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నింది. ఇందులో భాగంగానే వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ సర్పం చులను, పార్టీ ముఖ్య నాయకులను, కార్యక ర్తలను అర్ధరాత్రి పూట ఇళ్ల నుంచి ఈడ్చుకెళ్లి ముందస్తు అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని రాములు మండి పడ్డారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టు కుని రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేస్తోన్న తప్పులను, వైఫల్యాలను ఎత్తిచూపుతుంటే ఓర్వలేకనే అక్రమ అరెస్టులకు పాల్పడు తున్నారని విమర్శించారు. కేటీఆర్ పై అడ్డగో లు వ్యాఖ్యలు చేస్తూ, మహిళా ప్రజాప్ర తినిధులపై దాడులకు పాల్పడుతున్న వారిని వదిలేసి, ప్రశ్నించే గొంతులపై పోలీసులు ప్రతాపం చూపడం సిగ్గుచేటన్నారు.రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడీల పాలనను తలపిస్తున్నారని రాములు ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా ప్రజల పక్షాన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. సర్పంచ్‌లను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తక్షణమే అరెస్టయిన నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిని బర్తరఫ్ చెయ్యాలి

- జిల్లా మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,



**పరిగి, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని బర్తరఫ్ చేయాలి. వికారాబాద్ జిల్లా మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానపరుస్తూ, కించపరుస్తూ దూషణలకు పాల్పడిన శాసనమండలి సభ్యుడు తాత మధును మరియు ప్రోత్సహించిన వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి నాయకులు అధికారం కోల్పోయిన తర్వాత విచక్షణ కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాటాడుతూ, అహంకారపూరితంగా ప్రవర్తించడం మానుకోవాలని హెచ్చరించారు. అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, ఎన్నో హామీలు ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ఆ పార్టీ విధానాల వల్లే అధికారం కోల్పోవడం జరిగిందని, అధికారం కోల్పోయిన తర్వాత ఏదో విధంగా మళ్లీ అధికారంలోకి రావడానికి పిచ్చి పనులు చేస్తున్నారని అన్నారు. వీరి చేష్టల కారణంగా భవిష్యత్తులో ఆ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు.

# పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన

**దోమ, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పత్తి పంటలో గులాబీ రంగు పురుగును అరికట్టడానికి రైతులు ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. వికారాబాద్ జిల్లా దోమ మండలం శివారెడ్డిపల్లి రైతు వేదికలో అరాకా ఎఫ్.పి.సి. ఆధ్వర్యంలో, వాసన్ స్వచ్ఛంద సంస్థ, ఎల్.డి.సి. సంస్థ మరియు కారుణ్య సేవా సంస్థల సహకారంతో గులాబీ రంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి శ్రీ ప్రభాకర్ తో పాటు ఆ ప్రాంతంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఎల్.డి.సి. ప్రతినిధులు అఖిలేష్, కార్తిక్ రైతులకు పత్తిలో గులాబీ రంగు పురుగును గుర్తించే విధానం, దాని నివారణ చర్యలు, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.పత్తి విత్తిన నలభై ఐదు రోజుల నుంచి పంటను నిత్యం పరిశీలించాలని,




లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉనికిని పసిగట్టాలని సూచించారు. వరుసగా మూడు రోజుల పాటు ఈ బుట్టల్లో ఎనిమిది తల్లి పురుగులు కనిపిస్తే వెంటనే తగిన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పొలాల్లోని గడ్డి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి నాశనం చేయాలని, అవసరమైన మందులను ఉదయం పూట మాత్రమే పిచికారీ చేయాలని సూచించారు.పత్తి నాణ్యతను పెంచడంతో పాటు గులాబీ పురుగు ఉధృతిని తగ్గించేందుకు లింగాకర్షణ బుట్టల వాడకం ఎంతగానో ఉపయోగపడుతుందని వాసన్ ప్రతినిధులు తెలిపారు. పంట కాలాన్ని అనవసరంగా పొడిగించకుండా, పంట పూర్తయిన తర్వాత పత్తి వ్యర్థాలను పొలంలో ఉంచకుండా రైతులు జాగ్రత్త వహించాలని కోరారు.ఈ సందర్భంగా ఎల్.డి.సి. సహాయ మేనేజర్ అఖిలేష్ మరియు వాసన్ బృందం లింగాకర్షణ బుట్టల ఏర్పాటు, వాటిని వాడే విధానంపై రైతులకు ప్రత్యక్ష ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి, బాసుపల్లి, గూడూరు గ్రామాల నుంచి సుమారు నూట యాభై మంది రైతులు పాల్గొనగా వారికి లింగాకర్షణ బుట్టలను ఉచితంగా పంపిణీ చేశారు.కారుణ్య సంస్థ ప్రతినిధి మధుసూదన్ రావు మాట్లాడుతూ రైతులకు మేలు చేసేలా ముందు ముందు మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసన్ ప్రతినిధులు సత్యం, గోపాల్, ప్రేమ్, నరేష్, సుష్మిత, మోహన్, తిరుమలేష్, విష్ణుమూర్తి, సర్పంచ్ గుడాడి లక్ష్మమ్మ ఉప సర్పంచ్ ఈ అనిత మండల కాంగ్రెస్ అధ్యక్షులు శాంత కుమార్ శ్రీకాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి చెన్నయ్య సత్యనారాయణ శ్రీనివాస్ పండరయ్య ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పోలీసులు శాంతిభద్రతల కోసమా ప్రతిపక్షాల అణచివేత కోసమా

■ దోమ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు కే రాజిరెడ్డి




**దోమ, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ ):** చట్టసభల్లో ప్రజల సమస్యల ప్రస్తావన గాలికి వదిలేసి, నల్ల రంగు టీషర్టపై ఇంత రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారని దోమ మండల సర్పంచుల మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి మంగళవారం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం దోమ పోలీసులు రాజిరెడ్డితో పాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ ఖాజా పాషాలను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. అసలు పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉన్నారా లేక ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడానికి ఉన్నారా అని మండిపడ్డారు.దేశంలోనే తొలి మహిళా హోంమంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి మరియు సునీతా లక్ష్మారెడ్డిలను సైతం మహిళలు అనే కనీస గౌరవం లేకుండా పోలీసులు ప్రవర్తించడం రాష్ట్రంలో హాట్ టాపిక్గా మారిందని ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ప్రభుత్వ పెద్దల ఉద్దేశాలు వేరే విధంగా ఉన్నాయని విమర్శించారు.నిషేధిత భూములు, నిరుద్యోగ సమస్య, సాగు-తాగు నీరు, సంక్షేమ పథకాలకు నిధుల సర్దుబాటు వంటి అతి ముఖ్యమైన ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీ సమావేశాల్లో.. ప్రతి పక్ష సభ్యులు నల్ల రంగు టీషర్టతో హాజరైతే ఇంత రాద్ధాంతం చేయడమేంటని ప్రశ్నించారు.

అధికార పక్షాన్ని ప్రతిపక్షాలు ఇరుకున పెట్టడం సంప్రదాయమని, ఆ సమయంలో లేవనెత్తే సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ బాధ్యత అని హితవు పలికారు. చట్టసభల మర్యాదను మంటగలుపుతున్న అధికార పక్షానికి ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మండల స్థాయి నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో ఉంచుతూ, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రం ధర్నాలు, దిష్టిబొమ్మల దహనాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం ఆశ్చర్యకరంగా ఉందని ఎద్దేవా చేశారు. "రాబోయే రోజులు మావే.. మరో ఏడాది, రెండేళ్లు మాత్రమే" అని రాజిరెడ్డి ధీమా

## పరిగిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన




**పరిగి, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వెంకట రాములు అధ్యక్షతన ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత పదవిలో ఉన్న దళిత నాయకుడు గడ్డం ప్రసాద్ కుమార్పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనుచితంగా ప్రవర్తించడం చాలా బాధాకరమన్నారు. సభలో వారు చూపిన దౌర్జన్యపూరిత ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని మండిపడ్డారు.

ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తమ తీరు మార్చు కుని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు,ఏఎంసి చైర్మన్ పరుశురాం రెడ్డి, కౌన్సిలర్లు అబి ఉన్నిసా, అయూబ్, అజాజ్, చంద్రయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఆనేమాంజనేయులు పాల్గొన్నారు. అలాగే పిఏసి ఎస్ డైరెక్టర్లు చిన్న నరసింహులు.

వెంకటేష్, నాగ వర్ధన్, దండు అశోక్, మహిపాల్, బాలాజీ, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, గణేష్, మీర్ జారాజ్, అనిల్, మహేష్, జగన్, టైమ్ పటేల్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన తెలిపారు.

# కోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వం కి చెంపపెట్టు

■ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**షాద్ నగర్, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ )** నాంపల్లి కోర్టులో జరిగిన విచారణ ముగిసిన తర్వాత, కోర్టు ఆవరణ నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ, షాద్నగర్ బీఆర్ఎస్ నేత నాగర్ కుంట నవీన్ రెడ్డి బయటకు వచ్చారు. కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న అభిమానులు, పార్టీ శ్రేణులు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దీంతో కోర్టు ఆవరణమంతా కార్యకర్తల జయధ్వానాలు, నినాదాలతో పూర్తిగా మార్మోగిపోయింది. ఈ సందర్భంగా కోర్టు వెలుపల వేచి ఉన్న మీడియాతో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడారు. తనపై కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ అరెస్ట్ జరిగిందని ఆయన స్పష్టం చేశారు. తన అరెస్ట్ వెనుక స్పష్టమైన రాజకీయ కుట్రలు, కారణాలు ఉన్నాయని ఆయన తీవ్రంగా ఆరోపించారు. అయినప్పటికీ చట్టంపై, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని ఆయన ధైర్యంగా తెలిపారు. ఎంతటి ఇబ్బందులు ఎదురైనా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల తరుపున, కార్యకర్తల తరుపున నిలబడి పోరాటం కొనసాగిస్తానని ఆయన పునరుద్ఘాటించారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి, అభిమానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాస్వామ్య విలువలను కాలరాసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నా యని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు. ఈ పరిణామంతో ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. షాద్నగర్ ప్రాంతంతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఈ వార్తతో అప్రమత్తమయ్యాయి. నాయకుడికి సంఘీభావంగా సోషల్ మీడియా వేదికగా కూడా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతు న్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తా మని పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. కోర్టు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తానికి నవీన్ రెడ్డి నాంపల్లి కోర్టు నుండి బయటకు వచ్చి మాట్లాడిన తీరు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

## పిరికితనంతో పరారైన కాంగ్రెస్ ప్రభుత్వం

### శాసన మండలి చరిత్రలో ఇవాళ భయంకరమైన దుర్దినం



చట్ట సభల్లో గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలు చీకటి అధ్యాయమని మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూధనా చారి అభివర్ణించారు. మంగళవారం రాత్రి ఆయన శాసన మండలి మీడియా పాయింట్లో సహచర ఎమ్మెల్సీలతో మాట్లాడుతూ.. సభ్యులపై పోలీసులను ఉసిగొల్పి దుర్మార్గంగా వ్యవహరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పిరికితనంతో పరారైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దారుణమైన స్థితిలో ఉందన్న మధుసూధనా చారి.. దేశ సరిహద్దుల్లో బలగాలను మోహరించినట్లుగా వందలాది మంది పోలీసులను పెట్టించి సభ్యులపై దాడికి పాల్పడిందని మండిపడ్డారు.అసెంబ్లీ సమావేశాల తొలిరోజే కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను బీఆర్ఎస్ పక్షాన మేం ప్రశ్నిస్తే జవాబు లేదు, కాబట్టే ప్రధాన ప్రతిపక్షం లేకుండానే సభ నడిపించే ఎత్తుగడను ఈరోజు కూడా కొనసాగించారని మధుసూధనా చారి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసుల అనుచిత ప్రవర్తనను ఆయన తప్పుపట్టారు. సహచర ఎమ్మెల్సీలు తాత మధు, నవీన్ రెడ్డిల పై కేసులు నమోదు చేయడం.. వారి సభ నుంచి బహిష్కరించేందుకు ఏకపక్షంగా తీర్మానం చేయడంపై మేం చర్చకు పట్టుబట్టగా రేవంత్ సర్కార్ సమాధానం చెప్పలేకపోయిందని ఆయన వెల్లడించారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల దాకా వెయిటింగులో పెట్టి, ఎలాంటి చర్చ లేకుండా 3 నిమిషాల్లోనే సభను వాయిదా వేసి కాంగ్రెస్ ప్రభుత్వం పరారైందని మధుసూదనా చారి దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి పరాకాష్ట అని ఆయన పేర్కొన్నారు. శాసన మండలి చరిత్రలో ఇవాళ భయంకరమైన దుర్దినం అని మధుసూధనా చారి అభివర్ణించారు. మండలిలో ఇరవై మందికి పైగా సభ్యులున్న బీఆర్ఎస్ పక్షాన్ని ..ఏడెనిమిది మంది సభ్యులున్న కాంగ్రెస్ పక్షం తట్టుకోలేకపోతోందని ఆయన తెలిపారు. అందుకే తీర్మానాన్ని నెగ్గించుకునే అవకాశం లేక, ఆగమేఘాల మీద చదివి, మూడంటే మూడు నిమిషాల్లోనే పాస్ చేయించుకొని ఈ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరించి పరారైందని మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూధనాచారి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్లో మధుసూధనా చారితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఎల్.రమణ, తాతా మధు, నవీన్ రెడ్డి, యాదవరెడ్డి, కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

# అడ్డగోలుగా మెడికల్ దందా ప్రజాల ప్రాణాలతో చెలగాటం

■ మైనర్లతో మందుల విక్రయాలు..
■ అధికారుల మౌనం.. మాఫియాకు అనుకూలం
■ అనుమానాలకు తావిస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ మౌనం
■ ఎమ్మార్పీకి మించి అడ్డగోలుగా మందుల విక్రయాలు..






**పరిగి, సెప్టెంబర్ 9 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ప్రాణాలను కాపాడే మందు లను సైతం ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్న వైనం. ఒకే రకమైన సాల్ట్ ఉండే సాధారణ మందులను పక్కనబెట్టి, అత్యంత ఖరీదైన బ్రాండెడ్ మందులను బలవంతంగా అంటగడుతున్న మెడికల్ షాపుల యజమానులు. నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపుల్లో ఎలాంటి అర్హత, అనుభవం లేని మైనర్ పిల్లలతో మందులు విక్రయిస్తున్న దయనీయ పరిస్థితి. ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా, నెలవారీ మామూళ్ల మత్తులో జోగుతూ వికారాబాద్ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు.వికారాబాద్ జిల్లా పరిగి పటణంలో మెడికల్ మాఫియా ఆటలు రోజుకూ హద్దుమీరుతున్నాయి. ప్రాణాలను కాపాడే మందుల విక్రయాల్లోనూ అక్రమాలు తారస్థాయికి చేరాయి. ఒకే రకమైన సాల్ట్ కలిగిన సాధారణ మందులు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని పక్కనబెట్టి కేవలం అధిక కమిషన్ల కోసం ఖరీదైన బ్రాండ్ల పేరిట ప్రజల నుంచి అందినకాడికి దండుకుంటున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నా రు.మరో వైపు నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేశారు. నిబంధనల ప్రకారం ఫార్మసీ కోర్సులు పూర్తి చేసిన అర్హత కలిగిన ఫార్మసిస్ట్ మాత్రమే మెడికల్ షాపుల్లో మందులు విక్రయించాలి. కానీ పరిగిలోని పలు మెడికల్ షాపుల్లో ఎలాంటి అర్హత, అనుభవం లేని మైనర్ పిలలతో మందులు విక్రయిస్తున్నారు. ఏ జబ్బుకు ఏ మందు ఇవ్వాలో కనీస అవ గాహన లేని మైనర్లు కౌంటర్లలో కూర్చుని మం దులు ఇస్తుండటంతో ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతు న్నాయి. ఈ దారుణా లపై స్థానికులు, ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ షాపుల యజమానుల ఆగడాలపై స్పందించి తనిఖీలు చేయాల్సిన వికారాబాద్ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ పూర్తిగా మౌనం వహించారు. బాధితులు, ప్రజాసంఘాల నుంచి ఎన్ని ఫిర్యా దులు వెల్లువెత్తినా ఆయన పట్టించుకోవడం లేదు. నెలనెలా మెడికల్ మాఫియా నుంచి భారీగా ముడుపులు అందుతుండటమే ఇందుకు కారణమని, అందుకే ఆయన తనకేమీ తెలియనట్లు నటిస్తూ మాఫియాకు సహకరిస్తున్నారని ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

అధికారుల ఉదాసీనత వల్లే మెడికల్ షాపుల యజమానుల్లో భయం లేకుండాపోయిందని, ఇష్టానుసారంగా వ్యాపారం సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ వెంటనే స్పందించి పరిగి పట్టణంలోని అన్ని మెడికల్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. మైనర్లతో మందులు విక్రయిస్తూ, అధిక ధరలు వసూలు చేస్తున్న షాపుల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే మాఫియాతో కుమ్మక్కై నిద్రమత్తులో ఉన్న డ్రగ్ ఇన్స్పెక్టర్ పై కూడా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## 'ఓరి రేవంత్' అంటూ బాకీ కార్డులు చదివిన వ్యక్తి



ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు బాకీ పడ్డ సంగతి తెలిసిందే. ఎన్నికల ముందొక మాట.. ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతున్న కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరి పై క్షేత్ర స్థాయిలో ఎలాంటి వ్యతిరేకత ఉందో తెలిపే ఇది.. కాంగ్రెస్ పార్టీ పాలనలో హామీల అమలు ఎక్కడ అంటూ ఓ వ్యక్తి నిలబడి చదివాడు. దీంతో సదరు వ్యక్తి ప్రశ్నలను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అతనిపై పీఎస్లో ఫిర్యాదు చేశారు.మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని రంగంపేటలో ఓ వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చదువుతూ ఇవి అమలు కాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. 'ఓరి రేవంత్.. మహిళలకు రూ.2500 ఇస్తా అన్నవ్.. అదేదిరా.. వృద్ధులకు, బీడీ కార్మికులకు నెలకు రూ.4000 పెన్షన్ ఇస్తా అంటివి.. అదెటువోయింది.. వికలాంగులకు నెలకు రూ.6000 పెన్షన్ ఇస్తా అంటివి.. అదెటువోయింది' అంటూ బాకీకార్డులు చదివాడు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రంగం పేట గ్రామంలో నిలబడి చదివిన వ్యక్తిపై కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

బుధవారం,
సెప్టెంబర్ 09, 2026
తెలంగాణ డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక



# 1000 డప్పులతో కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడి - అసెంబ్లీ నుంచి ఎర్రవల్లికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**సిద్దిపేట జిల్లా :**మర్కూక్ మండలం ఎర్రవల్లిలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌ను వెయ్యి డప్పులతో ముట్టడిస్తామని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఫాంహౌస్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు బయలుదేరారు. అక్కడ ఉద్రిక్తతల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు సహా ఎమ్మెల్యేలు వెళ్లారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద డప్పుల మోతకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ప్రభుత్వమే పోలీసుల సహాయంతో కాంగ్రెస్ నేతలను ప్రోత్సహిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీలో స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యల పట్ల రగడ : కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం నల్ల చొక్కాలు ధరించి ఆందోళన చేపట్టారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల పట్ల



శాసనసభ, మండలిలో ఉద్రిక్త వాతావరణంలో చర్చలు జరిగాయి. బీఆర్ఎస్‌ను దళితుల వ్యతిరేక పార్టీ అని మంత్రులు, శాసనసభ సభ్యులు సంభోదించారు. గతంలో కేసీఆర్? సీఎంగా ఉన్నప్పుడు దళితుల పట్ల అహంకారపూరితంగా వ్యవహారించారని విమర్శించారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ డిప్యీటీ సీఎంగా ఉన్న తాటికొండ రాజయ్యను కారణం చెప్పకుండా మంత్రి వర్గం నుంచి తొలగించారని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీలో తాతా మధుపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించాయి. ముందస్తుగా పోలీసుల అదుపులోకి : మరోవైపు రైతుల సమస్యలపై నిరసనగా మర్కూక్ మండల కేంద్రంలో బీఆర్?ఎస్? నేతలు రైతు దీక్షకు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారులపై ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. బీఆర్?ఎస్?, కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొంతమంది బీఆర్?ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్దకు చేరుకున్నారు. మరోవైపు ముట్టడి పిలుపు నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణుల కదలికలపైనా పోలీసులు కీలకమైన నిఘా పెట్టారు. రెండు పార్టీల కార్యక్రమాలు : ఎర్రవల్లి ఫాంహౌస్ వైపు వెళ్లే మార్గాలను పోలీసులు పర్యవేక్షిస్తుండటంతో మర్కూక్ మండలంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మొత్తంగా ఒకవైపు కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి కాంగ్రెస్ పిలుపు, మరోవైపు బీఆర్?ఎస్ రైతు దీక్షకు ఏర్పాట్లతో? పోలీసుల ముందస్తు అరెస్టులు చేస్తున్నారు.

# ప్రజా ప్రదేశాల్లో ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 08:**
ప్రజా ప్రదేశాల్లో ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళ కానిస్టేబుల్ ముందు బీఆర్ఎస్ నేతలు షర్ట్స్ తీయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఇతర సంఘాల ప్రతినిధులతో కలిసి మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశామని అన్నారు. సోమవారం అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై మహిళా కమిషన్‌కు అర్జీ ఇచ్చామని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. మహిళా పోలీసుల ఎదుట ఎమ్మెల్యేలు షర్టులు విప్పడం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అన్ని ఆధారాలతో మహిళా కమిషన్‌కు వివరాలు సమర్పించామని చెప్పారు. ఎమ్మెల్యేల చర్య మహిళా గౌరవానికి భంగం కలిగించేలా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బాధ్యులైన ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పద్మావతి విజ్ఞప్తి చేశారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల ప్రవర్తనకు సంబంధించి తప్పుడు ప్రచారం జరుగుతోందని తెలిపారు. మహిళా నేతలను రక్షించేందుకే పోలీసులు ప్రయత్నించారని గుర్తు చేశారు. మహిళల గౌరవం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మహిళా కమిషన్‌కు విజ్ఞప్తి చేశామని అన్నారు. తల దించుకుని మహిళ కానిస్టేబుల్ ఉన్నారు.. ఎంత దారుణమని ఎమ్మెల్యే పద్మావతి పేర్కొన్నారు.



# బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్ట్



**హైదరాబాద్ :**శాసనసభ సమావేశాల వేళ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల అరెస్టులు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. తాతా మధు తదితర నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు... బీఆర్ఎస్ మన్నె క్రిశాంక్ ను కూడా అరెస్ట్ చేశారు. క్రిశాంక్ నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు కార్ఖానా పోలీస్ స్టేషన్ కు తరలించారు. క్రిశాంక్ కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతున్నందునే బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని

# ‘అన్నది నా తల్లిని - నీ తల్లిని కాదు’ : హరీశ్‌రావుపై స్పీకర్ ప్రసాద్ కుమార్ ఫైర్

**హైదరాబాద్ :**మాజీ మంత్రి హరీశ్‌రావుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లిపై చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అన్నది తన తల్లినని, హరీశ్?రావు తల్లిని కాదని వ్యాఖ్యానించారు. ఆవేశం తనకు ఉండాలని, బీఆర్ఎస్ నేతల కు కాదని హితవు పలికారు. బీఆర్?ఎస్ ఎమ్మె ల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డిలపై జరిగిన దాడికి సంబంధించి నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు మాజీ మంత్రి హరీశ్ రావు ఆవేశంతో మాట్లా డారు. తమ ఎమ్మెల్యేలు సబిత, సునీతలపై జరిగిన దాడికి ఇంకా చర్యలు తీసుకోలేదని అ న్నారు. ముగ్గురు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే లపై కేసు పెట్టారని పేర్కొన్నారు. గౌరవ సభ కౌరవసభగా మారిందని మండిపడ్డారు. భావోద్వేగానికి గురైన స్పీకర్ : దీంతో స్పంది ంచిన స్పీకర్ ప్రసాద్ కుమార్ మహిళా సభ్యుల ంటే సభతో పాటు తనకు కూడా గౌరవం అన్నారు. మీరు చెబితే నేను



వినట్లేదా తాను మాట్లాడుతుంటే మీకు ఎందుకంత ఆవేశమని హరీశ్‌రావును స్పీకర్ ప్రశ్నించారు. “మీకు కాదు ఆవేశం నాకు ఉండాలి. మీ తల్లిని అనలేదు, నా తల్లిని అన్నారు” అని భావో ద్వేగానికి గురయ్యారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మిపట్ల తనకు గౌరవం ఉందని స్పీకర్ అన్నారు. వారికి జరిగిన అసౌకర్యానికి నివేదిక కావాలని ఆదేశించినట్లు తెలిపారు. రిపోర్టు రాగానే దానికి సంబంధించిన చర్యలు తీసుకుంటామని హరీశ్ రావుకు సమాధానం ఇచ్చారు. మహిళా సభ్యులంటే సభతో పాటు నాకు కూడా గౌరవం. మీరు చెబితే నేను వినట్లేదా. ఎందుకంత ఆవేశం. మీకు కాదు ఆవేశం నాకు ఉండాలి. నీ తల్లిని అనలేదు, నా తల్లిని అన్నారు. నా మాటలు వినట్లేదు. మీకెలా ఆవేశం ఉంటుంది సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మి పట్ల నాకు గౌరవం ఉంది. నాకున్న 8 మంది అక్కాచెల్లెళ్లలో వారు కూడా నా సోదరీమణులే. మహిళా సభ్యులపై దురుసు ప్రవర్తనపై నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం. - హరీశ్‌రావును ఉద్దేశించి స్పీకర్ వ్యాఖ్యలుస్పీకర్?ను బెదిరించే ధోరణి : స్పీకర్‌ను బెదిరించే విధంగా బీఆర్ఎస్ సభ్యుల తీరు ఉందని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తిపై ఇలా మాట్లాడటం ఎప్పుడూ చూడలేదన్నారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను పక్కన పెట్టాలంటున్న బీఆర్ఎస్ నేతలు, స్పీకర్ పట్ల

# అసెంబ్లీ వద్ద ఆందోళన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై వరుస కేసులు

**హైదరాబాద్ :**పోలీసులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. శాసనసభ సమావేశం సందర్భంగా అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు సహా 14 మంది బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. పోలీసులపై దాడి, విధులకు ఆటంకం, బెదిరింపులు, అభ్యంతరకర వ్యాఖ్యలపై బీఎన్ఎస్ 121(1), 132, 74, 79, 351, 352, 353, 3(5) సెక్షన్ల కింద కేసు రిజిస్టర్ అయ్యింది. మహిళా పోలీసుల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

మాజీ మంత్రి కేటీఆర్ పోలీసు సిబ్బంది కాలర్ పట్టుకుని లాగడం, తోసివేయడం, దాడి చేశారని ఫిర్యాదు చేశారు. కేసులు నమోదైన వారిలో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, శంభీపూర్ రాజు, సంజయ్, విజయుడు, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మిలు ఉన్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదైంది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై కులపరంగా అవమానకర వ్యాఖ్యలు చేసిన కారణంగా తాతా మధును పోలీసులు అరెస్టు చేశారు.

బీజేపీకి చెందిన 291 మందిపై కేసు : సోమవారం అసెంబ్లీ ముట్టడికి వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



సహా ఐదుగురు బీజేపీ నేతలపైనా కేసులు నమోదు చేశారు. బీజేపీకి చెందిన 291 మంది కార్యకర్తలు, ఆప్‌నకు చెందిన నలుగురిపై కేసులు నమోదయ్యాయి. మరోవైపు అసెంబ్లీ విధుల్లో ఉన్న పోలీసుల వాహనంపై దాడికి పాల్పడిన పలువురు బీజేపీ నాయకులపై సైఫాబాద్ పీఎస్?లో కేసు నమోదైంది. హోంగార్డు పథలవాత్ వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న హాకా భవన్ వద్ద విధి నిర్వహణలో ఉన్న సమయంలో అక్కడికి చేరుకున్న కొంతమంది బీజేపీ నాయకులు పోలీస్ ఇన్నోవా కారుపైకి ఎక్కి దాడికి పాల్పడ్డారని హోంగార్డు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, సీసీటీవీ కెమెరాల ఆధారంగా పోలీస్ వాహనాన్ని ధ్వంసం చేసిన వారిని సైఫాబాద్? పోలీసులు గుర్తిస్తున్నారు. అసెంబ్లీ ముందు జరిగిన గొడవపై పోలీసులు 5 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు నవీన్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదుఆప్ కార్యకర్త హేమచంద్రపై పెట్రోల్ పోసుకొని హంగామా చేసినందుకు కేసు నమోదు చేశారు. బీజేపీ కార్యకర్త గణేశ్?పైన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినందుకు కేసు పెట్టారు. పోలీస్ అధికారులపై దాడులు చేసి ధూషించినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ముందస్తు చర్యలో భాగంగా పలువురిని అరెస్టు చేసినందుకు కేసు నమోదైంది. ఎక్స్?లో కేటీఆర్ అరెస్టులస్త్ర, అక్రమ నిర్భంధాలా? అని ప్రశ్నించారు. హామీలు అమలవుతాయంటే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలం స్వచ్ఛందంగా అరెస్ట్ అవుతామని ఎద్దేవా చేశారు. సబిత, సునీతకు జరిగిన అవమానాలపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌ను గమనిస్తున్నారని అన్నారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీకి ఏది సరైనదో అసెంబ్లీలో మాకు అది తప్పనిపిస్తోందని, రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు కలిగిన వ్యక్తి అని కేటీఆర్ విమర్శించారు.

# రాజీనామా చేసి బరిలో దిగుదాం, నీకు డిపాజిట్ వస్తే ముక్కు నేలకు రాస్తా

**హైదరాబాద్**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. కొడంగల్ స్థానానికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని, హుజూరాబాద్‌లో తాను కూడా రాజీనామా చేస్తానని, ఇద్దరం ఉప ఎన్నికల బరిలో దిగుతామని అన్నారు. ఆ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి డిపాజిట్ తెచ్చుకుంటే సభ సాక్షిగా ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన.. శాసనసభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగించిన భాష, పదజాలం అసహ్యకరంగా ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ సమాజమంతా ఈ అభ్యంతరకర వైఖరిని గమనిస్తోందని చెప్పారు. సభలో ప్రతిపక్ష సభ్యులను గౌరవించకుండా సీఎం ఇష్టానుసారంగా మాట్లాడారని కౌశిక్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలోనే ‘కత్తులతో నరుకుతాం’ అని బహిరంగంగా బెదిరింపులకు దిగారని కౌశిక్ రెడ్డి అన్నారు. ఇవన్నీ పక్కనబెట్టి తమపై ఎథిక్స్ కమిటీ పేరుతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై కడియం శ్రీహరి చేస్తున్న విమర్శలకు కౌశిక్ రెడ్డి ఘాటుగా సమాధానమిచ్చారు. కోట్లాది రూపాయల నిధుల వినియోగంతోపాటు బీఆర్ఎస్ పార్టీ బీ-ఫారమ్‌పై గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన వ్యక్తి కడియం శ్రీహరి అని మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా పదవులు అనుభవించినప్పుడు ఆయనకు లేని నైతిక విలువలు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయా..? అని నిలదీశారు. స్వార్థ రాజకీయం కోసం తల్లిలాంటి పార్టీని వీడిన నేతలు తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని చెప్పారు.




# అసెంబ్లీ ఆవరణలో కుప్పకూలిన అధికారి.. సీపీఆర్ చేసిన మంత్రి శ్రీహరి

**హైదరాబాద్,**
అసెంబ్లీ ఆవరణలో కుప్పకూలిన పీఎస్ రాజు
వెంటనే స్పందించిన మంత్రి వాకిటి శ్రీహరి
రాజుకు సీపీఆర్ చేసిన మంత్రి
వైద్య సిబ్బందిని వెంటనే పిలిపించిన వైనం
ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతితెలంగాణ అసెంబ్లీ ఆవరణలో మంత్రి వాకిటి శ్రీహరి మానవత్వం చాటుకున్నారు. నవీన్ మిట్టల్ పీఎస్ రాజు అకస్మాత్తుగా అక్కడే కుప్పకూలడంతో మంత్రి వెంటనే స్పందించారు. ఆయనకు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. అనంతరం వైద్య సిబ్బందిని పిలిపించిన మంత్రి.. రాజుకు వెంటనే వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. అంబులెన్స్ రప్పించి బాధితుడిని ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ లాభం లేకపోయింది. మార్గమధ్యంలో అంబులెన్సులోనే పీవీ రాజు తుది శ్వాస విడిచారు. అసెంబ్లీ ఆవరణలో రాజు కుప్పకూలిన వెంటనే మంత్రి శ్రీహరి స్పందించిన తీరుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అత్యవసర పరిస్థితిలో వెంటనే స్పందించి సీపీఆర్ చేయడాన్ని అభినందిస్తున్నారు.



# కేసీఆర్ చావును కోరుకుంటున్న సీఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 08:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చావును కోరుకుంటున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్.. మీడియా ముఖంగా అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ ఇంటిపైన దాడి చేయిస్తామన్నారని తెలిపారు. ఎందుకు ఇంత స్థాయికి దిగజారుతున్నారో? చెప్పాలంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటి వద్ద వెయ్యి డప్పులతో దాడి చేస్తామని శంకర్ అన్నారని తెలిపారు. అది శంకర్ అన్న మాట కాదని.. సీఎం రేవంత్ రెడ్డి అన్నా మాటని వ్యాఖ్యానించారు. వెంటనే



శంకర్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేశారు. శాసనసభలో ఈ ముఖ్యమంత్రి ఏం మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్‌పై వేముల ప్రశాంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ బేషరతుగా సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. అసెంబ్లీకి రాకుండా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంపై దాడి చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మగోడువైతే కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోవాలని వేముల ప్రశాంత్ రెడ్డికి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వేముల వీరేశంపై డీజీపీ చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసీఆర్ చావు గురించి మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగాలి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆకాంక్షించారు. అందుకు సహకరించడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన స్పష్టం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవినీతిని గత సమావేశాల్లో బయటపెట్టామని గుర్తు చేశారు. శిఖండిలా కడియం శ్రీహరిని ముందు పెట్టి రాజకీయాలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై నిప్పులుచెరిగారు. మమ్మల్ని సభ లోపలికి రానివ్వకుండా తమపైనే కేసులు పెట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవేదన వ్యక్తం చేశారు. స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి ఏమీ అనలేదని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చైర్‌ను అవమానించారని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. సాటి మహిళలను అవమానించే విధంగా మంత్రి సీతక్క మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రోహిత్ శర్మ భవిష్యత్ పై బీసీసీఐ కార్యదర్శి క్లారిటీ




భవిష్యత్తుపై బీసీసీఐ ని రివ్యూ మీటింగులో అత్యంత కీలక నిర్ణయం వెలువడింది. ముంబైలో జరిగిన ఈ కీలక భేటీ ముగిసిన తర్వాత బోర్డు కార్యదర్శి దేవ్ జీత్ సైకియా రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రచారంపై క్లారిటీ ఇస్తూ మీడియాకు బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. రోహిత్ శర్మ వన్డే కెరీర్ ముగిసిపోయిందని, వచ్చే 2027 ప్రపంచకప్ ప్రణాళికల్లో ఆయన లేరంటూ గత కొద్ది రోజులుగా సాగుతున్న ప్రచారానికి బీసీసీఐ కార్యదర్శి దేవ్ జీత్ సైకియా తెరదించారు. "రోహిత్ శర్మ చాలా అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. దయచేసి ఎలాంటి ఆధారాలు లేని పుకార్లను నమ్మవద్దు, ప్రోత్సహించవద్దు" అని వ్యాఖ్యానించారు. ఇప్పటికే టెస్టులు, టీ20 మ్యాచ్‌ల నుంచి తప్పుకున్న రోహిత్ ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్లోనే కొనసాగుతున్నారు. సెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానున్న వెస్టిండీస్ వన్డే సిరీస్‌కు ఆయనను ఎంపిక వస్తున్న

ః భారత క్రికెట్ దిగ్గజం రోహిత్ శర్మ వన్డే వార్తలను బోర్డు తోసిపుచ్చింది.

**మీటింగ్‌కు అగార్కర్ గైర్హాజరు**


ముంబైలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ రివ్యూ మీటింగుకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వీవీఎస్ లక్ష్మణ్, టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ హాజరయ్యారు. అయితే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఈ సమావేశానికి రాకపోవడమే కాకుండా కనీసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూడా కనెక్ట్ కాకపోవడం పలు అనుమానాలకు తావిచ్చింది. రోహిత్ శర్మ విషయంలో సెలెక్షన్ కమిటీకి, బోర్డు పెద్దలకు మధ్య అభిప్రాయభేదాలు ఉన్నాయనే వార్తలకు ఇది మరింత బలం చేకూర్చింది. అయితే ఈ భేటీ అత్యవసరంగా, అకస్మాత్తుగా ఏర్పాటు చేయడం వల్లే అగార్కర్ వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాలేకపోయారని సైకియా స్పష్టం చేశారు.

**ఆటగాళ్ల గాయాలపై తీవ్ర ఆందోళన**

ఈ సమీక్షా సమావేశంలో ప్రధానంగా జట్టులోని కీలక ఆటగాళ్లు పదే పదే గాయాల పాలుకావడం, వారి కోలుకునే ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. కొందరు ఆటగాళ్లు పదే పదే ఎన్‌సిఏ (నేషనల్ క్రికెట్ అకాడమీ) బాట పడుతుండటం మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. "ఆటగాళ్లు తరచూ గాయపడటం నిజంగా ఆందోళన కలిగించే విషయం. దీనిని తీవ్రంగా పరిగణించి రాబోయే రోజుల్లో కఠినమైన చర్యలు తీసుకుంటాం" అని బీసీసీఐ స్పష్టం చేసింది.డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ పదవిపై క్లారిటీగత కొద్దిరోజులుగా బీసీసీఐ కొత్తగా డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ అనే హోదాను సృష్టించి, ఆ బాధ్యతలను వీవీఎస్ లక్ష్మణ్‌కు అప్పగించనుందనే ప్రచారం జోరుగా సాగింది. అయితే సమావేశం అనంతరం ఈ వార్తలను కార్యదర్శి పూర్తిగా ఖండించారు. ప్రస్తుతానికి అలాంటి పదవిని ఏర్పాటు చేసే ఆలోచన ఏదీ బోర్డు వద్ద లేదని తేల్చి చెప్పారు.

## బంగారం ధరల్లో ఊహించని మార్పు





బంగారం, వెండి ధరలు మళ్లీ యూటర్న్ తీసుకున్నాయి. వినియోగదారులకు ఊహించని విధంగా షాకిస్తున్నాయి. రోజురోజుకు తీపి కబురు చెబుతూ భారీగా దిగి వచ్చిన ధరలు.. ఒక్కసారిగా ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం, వెండి ధరలు ఎప్పుడు పెరుగుతాయో.. ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిన్న ఒక్క రోజే ధరలు భారీ స్థాయిలో పెరగడం కొనుగోలు దారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తులంపై సుమారు 3 వేల రూపాయలకుపైగా పెరిగింది. అదే విధంగా వెండిపై స్వల్పంగా పెరిగింది. తాజాగా సెప్టెంబర్ 4వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద కొనసాగుతున్నాయి.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,510 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,560 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,670 వద్ద ట్రేడవుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,20,110 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి ధరల విషయానికొస్తే.. రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతోంది. అయితే బంగారం కంటే వెండి కొంత ఊరటనిస్తోంది. ధరలలో పెద్దగా ప్రభావం చూపడం లేదు.



## భారత్ వర్సెస్ పాక్.. కొన్నేళ్ల తర్వాత పాకిస్థాన్ గడ్డపై అడుగు పెట్టనున్న భారత ఆటగాళు

భారత్ పాకిస్థాన్ మధ్య దశాబ్ధాలుగా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందన్న సంగతి తెలిసిందే. రెండు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతల నడుమ ఒక సంచలన వార్త బయటకు వచ్చింది. వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరగనున్న సౌత్ ఏషియన్ ఫెడరేషన్ గేమ్స్‌లో పాల్గొనేందుకు భారత ఒలింపిక్ అసోసియేషన్ ప్రాథమికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇస్లామాబాద్, లాహోర్, పెషావర్ నగరాల్లో ఈ పోటీలు జరగనున్నాయి.పాకిస్థాన్ వేదికగా జరగనున్న సౌత్ ఏషియన్ గేమ్స్ ఆతిథ్యానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. సౌత్ ఏషియన్ ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న భారత ప్రతినిధులు ఈ క్రీడల్లో పాల్గొనేందుకు ఆహ్వానాన్ని సూత్రప్రాయంగా అంగీకరించారు. పాకిస్థాన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఖాలిద్ మహమూద్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. భారత్ నుంచి ఏయే విభాగాలకు సంబంధించి ఎంతమంది క్రీడాకారులు వస్తారనే దానిపై 2027 జనవరి నాటికి పూర్తి స్పష్టత రానుంది.మూడు ప్రధాన నగరాల్లో 28 క్రీడలుఏప్రిల్ నెలలో వైభవంగా ప్రారంభం కానున్న ఈ సౌత్ ఏషియన్ గేమ్స్ లో మొత్తం 28 రకాల క్రీడలను చేర్చారు. పోటీలను మూడు వేర్వేరు నగరాల్లో నిర్వహించేందుకు పాకిస్థాన్ ఏర్పాట్లు చేస్తోంది. రాజధాని ఇస్లామాబాద్‌లో మార్షల్ ఆర్ట్స్, టెన్నిస్, స్క్వాష్ వంటి 15 ప్రధాన క్రీడలు జరగనున్నాయి. సాంస్కృతిక కేంద్రమైన లాహోర్‌లో క్రికెట్‌తో సహా 10 రకాల పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన మూడు క్రీడలకు పెషావర్ నగరం ఆతిథ్యం ఇవ్వనుంది.భారత ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం రావాల్సిందే

రెండు దేశాల ఒలింపిక్ సంఘాల మధ్య చర్చలు సానుకూలంగా జరిగినప్పటికీ, భారత ప్రభుత్వం దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా పాకిస్థాన్‌లో పర్యటించే విషయంలో భారత క్రీడా శాఖ, విదేశాంగ మంత్రిత్వ శాఖల నిబంధనలు అత్యంత కీలకంగా

## టీమిండియా తో తలపడే జట్లు ఇవే..?

పతకం వైపు భారత జట్టు ప్రయాణం ఎలా ఉండబోతోంది? ఆసియా గేమ్స్ షెడ్యూల్ విడుదల కావడంతో ఈ విషయం ఇప్పుడు వెల్లడైంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం నాడు ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్ల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొదట మహిళల క్రికెట్, ఆ తర్వాత పురుషుల క్రికెట్ ఆడతారు. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19న ప్రారంభం కానున్నప్పటికీ, భారత జట్టు ఆతిథ్య జపాన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 18న సాయంత్రం 5:30 గంటలకు (×ూ) జరుగుతుంది. ఆ తర్వాత, సెప్టెంబర్ 20న రెండు సెమీఫైనల్స్ జరుగుతాయి. సెప్టెంబర్ 22న కాంస్య పతకం కోసం మ్యాచ్, ఆ తర్వాత స్వర్ణ పతకం కోసం ఫైనల్ జరుగుతుంది.పురుషుల క్రికెట్ షెడ్యూల్..

పురుషుల క్రికెట్ విషయానికి వస్తే, దీనిని







**ఆసియా గేమ్స్ షెడ్యూల్ వచ్చేసిందిగా..**

ఆసియా గేమ్స్ 2026 సెప్టెంబర్ 19న జపాన్‌లో ప్రారంభం కానున్నాయి. ఈసారి, ఈ క్రీడలు జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతున్నాయి. ముఖ్యంగా, ఆసియా క్రీడలలో క్రికెట్‌ను మరోసారి చేర్చిన సంగతి తెలిసిందే. చైనాలో జరిగిన గత క్రీడలలో క్రికెట్‌ను మొదటిసారిగా చేర్చారు. పురుషుల, మహిళల విభాగాలలో భారత్ స్వర్ణ పతకాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు, భారత జట్టు మరోసారి స్వర్ణం గెలవాలని లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అయితే, స్వర్ణ క్రికెట్ మ్యాచ్‌లు సెప్టెంబర్ 17న మొదలవుతాయి. ఎనిమిది జట్లతో మహిళల క్రికెట్ సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు జరగనుండగా, 10 జట్లతో పురుషుల క్రికెట్ సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 3 వరకు జరుగుతుంది.జపాన్‌తో తలపడనున్న భారత మహిళల జట్టు..భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు రెండు ఈవెంట్లలోనూ నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు ప్రవేశించాయి. మహిళల ఈవెంట్ నేరుగా క్వార్టర్ ఫైనల్ రౌండ్‌తో ప్రారంభమవుతుంది. నాలుగో క్వార్టర్ ఫైనల్‌లో రెండు భాగాలుగా విభజించారు. మొదటగా, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, జపాన్, హాంగ్ కాంగ్, మలేషియా, ఓమన్ జట్లు పాల్గొనే గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ గ్రూప్ దశ మ్యాచ్‌లు సెప్టెంబర్ 24 నుంచి 26 తేదీల మధ్య నిర్వహించబడతాయి. ఆ తర్వాత, సెప్టెంబర్ 28న క్వార్టర్-ఫైనల్స్ ప్రారంభమవుతాయి. ఈ రౌండ్‌లో భారత జట్టు బరిలోకి దిగనుంది. అయితే, గ్రూప్ దశ ముగిసిన తర్వాతే భారత్ ఏ జట్లతో తలపడుతుందో తెలుస్తుంది.

## ఖాతాదారులకు బిగ్ అలర్ట్.. వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంక్ సేవలకు అంతరాయం




బ్యాంక్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. ఈ నెలలో బ్యాంక్ ఉద్యోగులు నాలుగు రోజుల పాటు సమ్మె చేపట్టనున్నారు. రెండు విడతలుగా ఈ సమ్మె జరగనుంది. తొలి విడతలో ఒక రోజు పాటు సమ్మె చేపట్టనుండగా.. రెండో విడతలో మూడు రోజుల పాటు సమ్మెకు దిగనున్నారు. దీంతో ఈ నెలలో బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగే అవకాశముంది. ఖాతాదారులు దీనిని ముందే గమనించి జాగ్రత్త పడాల్సిన అవసరముంది. లేకపోతే బ్యాంక్ కార్యకలాపాల్లో అంతరాయం ఎదురుకావొచ్చు. యునైటెడ్ ఫోరమ్స్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ కింద దేశవ్యాప్తంగా ఏడు బ్యాంక్ ఉద్యోగ సంఘాలు ఉన్నాయి. ఈ 7 సంఘాలు ఉమ్మడిగా సమ్మెకు పిలుపునిచ్చాయి. వారానికి ఐదు రోజుల పని విధానంతో పాటు పరితీరు ఆధారంగా ప్రోత్సాహకాలు, ఇతర పెండింగ్ డిమాండ్లపై ఒత్తిడి తెచ్చేందుకు సమ్మెకు దిగాలని నిర్ణయం తీసుకున్నారు.

సెప్టెంబర్ నెలలో రెండు విడతల్లో ఈ సమ్మె జరగనుంది. సెప్టెంబర్ 11వ తేదీన ఒక రోజు పాటు సమ్మె ఉంటుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 28వ తేదీ నుంచి సెప్టెంబర్ 30 వరకు మరోసారి సమ్మె చేపట్టనున్నారు. దీంతో మొత్తం నాలుగు రోజుల పాటు సమ్మె జరగనుంది. అయితే ఈ నెలలో తమ డిమాండ్లు పరిష్కారం కాకపోతే వచ్చే నెలలో నిరవధిక సమ్మె చేపడతామని బ్యాంక్ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. నాలుగు రోజుల సమ్మెతో బ్యాంక్ సేవలకు ఈ నెలలో తీవ్ర అంతరాయం కలగనుంది. ఖాతాదారులు సేవలు పొందటంలో ఇబ్బందులు ఎదుర్కొనున్నారు. సెప్టెంబర్ 11న సమ్మె కాగా.. సెప్టెంబర్ 12,13వ తేదీల్లో రెండో శనివారం, ఆదివారం సందర్భంగా బ్యాంకులు మూతపడనున్నాయి. దీంతో వరుసగా మూడు రోజుల పాటు బ్యాంక్ సేవలకు అంతరాయం కలగనుంది.

26వ తేదీ నాలుగో శనివారం, సెప్టెంబర్ 27 ఆదివారం సందర్భంగా బ్యాంకులకు సెలవు కాగా.. సెప్టెంబర్ 28వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు సమ్మె జరగనుంది. దీంతో ఐదు రోజుల పాటు బ్యాంక్ సేవలకు అంతరాయం కలగనుంది. దీంతో ఈ నెలలో ఎక్కువ రోజుల పాటు బ్యాంకులు మూతపడే అవకాశముంది. అయితే బ్యాంకులు మూతపడ్డా కూడా మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు ఎప్పటిలాగే పనిచేస్తాయి. అలాగే యూపీఐ సేవలు కూడా యథావిధిగా ఉంటాయి. దీంతో డిజిటల్ ట్రాన్సాక్షన్లు ఎప్పటిలాగే చేసుకోవచ్చు. కేవలం బ్రాంచ్ సంబంధిత కార్యకలాపాలు మాత్రమే నిలిచిపోతాయి.

## రూ.79,999కే ఓలా కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్.. ఒక్క ఛార్జ్‌తో 301 కి.మీ రేంజ్!

ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్లో తన పట్టును మరింత బలోపేతం చేసుకునేందుకు స్కూటర్‌ను భారత మార్కెట్లోకి తీసుకొచ్చింది. బడ్జెట్ ధరలో మంచి రేంజ్ అందించడమే లక్ష్యంగా ఈ స్కూటర్‌ను రూపొందించారు. ముఖ్యంగా ఓలా స్వయంగా అభివృద్ధి చేసిన బ్యాటరీ టెక్నాలజీ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.రెండు బ్యాటరీ ఆప్షన్లు

3.1 బ్యాటరీ -- ఎక్స్-షోరూమ్ ధర రూ.79,9995.1 నెౕఔప్త్ర బ్యాటరీ -- ఎక్స్-షోరూమ్ ధర రూ.99,999

3.1 నెౕఔప్త్ర వెర్షన్ ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 179 కిలోమీటర్ల వరకు ×ఐజ రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఈ వేరియంట్ డెలివరీలు 2026 డిసెంబర్ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇక 5.1 నెౕఔప్త్ర బ్యాటరీ వెర్షన్ ఏకంగా 301 కిలోమీటర్ల వరకు ×ఐజ రేంజ్ అందిస్తుందని కంపెనీ పేర్కొంది. దీని



డెలివరీలు 2027 మార్చి నుంచి ప్రారంభం కానున్నాయి.4 నెౕఔ మోటార్.. 70 కి.మీ టాప్ స్పీడ్‌రెండు వేరియంట్లలోనూ 4 నెౕఔ పీక్ పవర్ అందించే ఎలక్ట్రిక్ మోటార్‌ను అమర్చారు. స్కూటర్ గరిష్ఠ వేగం 70 కి.మీ. గంటగా ఉంది. ఛార్జింగ్ విషయానికి వస్తే.. 3.1 నెౕఔప్త్ర బ్యాటరీని ఇంటి ఛార్జర్‌తో 0 నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేయడానికి సుమారు 5 గంటల 42 నిమిషాలు పడుతుంది. 5.1 నెౕఔప్త్ర బ్యాటరీకి ఇదే స్థాయికి చేరుకోవడానికి సుమారు 6 గంటల 16 నిమిషాలు అవసరం.

ఇది కూడా చదవండి: దీబనస్త్రవ్ ఝుతీం: కేవలం రూ.3.50 లక్షలకే కారు.. అద్భుతమైన మైలేజీతో తక్కువ ధరల్లో టాప్ మోడల్స్ ఇవే!

బ్యాటరీ ప్రత్యేకత ఉపయోగించిన దీష్ఝుతీఫ్ బ్యాటరీ టెక్నాలజీ ఈ స్కూటర్‌లో ప్రధాన ఆకర్షణ. ఓలా తెలిపిన వివరాల ప్రకారం, 46-సిరీస్ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (ూఖ్ఫీ) సెల్స్‌ను కంపెనీకి చెందిన దీఫ్వతీఎ వీటి ఉత్పత్తిని ఓలా గిగాఫ్యాక్టరీలో చేపడుతోంది. బ్యాటరీలను స్వయంగా తయారు చేయడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, అందుబాటు ధరలో ఎలక్ట్రిక్ వాహనాలను అందించాలన్నది కంపెనీ లక్ష్యంగా కనిపిస్తోంది.


# డ్రసింగ్ విషయంలో నా తప్పు కూడా ఉంది..



నటి ఐశ్వర్య లక్ష్మి తన సినిమాలతోనే కాకుండా ఫ్యాషన్ విషయంలోనూ తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో ఆమె ధరించిన దుస్తులపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ కూడా జరిగింది. ముఖ్యంగా ఆమె డ్రెస్సింగ్ స్టైల్‌పై నెటిజన్లు చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో

ఐశ్వర్య లక్ష్మి ఈ ట్రోల్స్‌పై స్పందించారు. తనపై పదేపదే ఎందుకు ట్రోల్స్ వస్తున్నాయో కూడా తన డ్రెస్సింగ్ విషయంలో జరిగిన కొన్ని ఘటనల్లో తన తప్పు కూడా ఉందని ఐశ్వర్య లక్ష్మి అంగీకరించారు. అయితే కొంతవరకు అది తన ఫ్యాషన్ సెన్స్‌కు సంబంధించిన విషయమని చెప్పారు. తాను ధరించిన దుస్తులు తనకు నచ్చాయని, వాటిని ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఎంచుకోలేదని ఆమె స్పష్టం చేశారు. తాను ఒకసారి ధరించిన డ్రెస్‌పై వచ్చిన ట్రోల్స్ గురించి ఐశ్వర్య లక్ష్మి మాట్లాడుతూ.. ఏడు, ఎనిమిది రోజుల పాటు వరుసగా నైట్ షూట్స్‌లో పాల్గొన్న తర్వాత ఆ డ్రెస్‌ను ధరించినట్లు చెప్పారు.తన డ్రెస్సింగ్ విషయంలో జరిగిన కొన్ని ఘటనల్లో తన తప్పు కూడా ఉందని ఐశ్వర్య లక్ష్మి అంగీకరించారు. అయితే కొంతవరకు అది తన ఫ్యాషన్ సెన్స్‌కు సంబంధించిన విషయమని చెప్పారు. తాను ధరించిన దుస్తులు తనకు నచ్చాయని, వాటిని ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఎంచుకోలేదని ఆమె స్పష్టం చేశారు. తాను ఒకసారి ధరించిన డ్రెస్‌పై వచ్చిన ట్రోల్స్ గురించి ఐశ్వర్య లక్ష్మి మాట్లాడుతూ.. ఏడు, ఎనిమిది రోజుల పాటు వరుసగా నైట్

"ఏదైనా జరుగుతుందేమో అన్న ఆశతో ఆ డ్రెస్ వేసుకున్నాను. నేను స్నానం చేస్తూ మధ్యలోనే వచ్చి డ్రెస్ వేసుకున్నానా.? అని చాలామంది అడిగారు. నిజానికి అదే జరిగింది" అంటూ ఆమె నవ్వుతూ చెప్పుకొచ్చారు. అయితే ఆ డ్రెస్ విషయంలో తనకు సలహాలు ఇచ్చేందుకు స్టైలిస్ట్, స్నేహితులు, మేనేజర్లు అందరూ అక్కడే ఉన్నారని ఐశ్వర్య తెలిపారు. తన స్టైలిస్ట్ మరో చోకర్ వేసుకోవాలని, జుట్టును వదిలేయాలని సూచించారని చెప్పారు. తన స్నేహితులు, మేనేజర్లు కూడా ఆ డ్రెస్ విషయంలో కొన్ని మార్పులు చేయాలని సూచించారని వెల్లడించారు. అయినా చివరకు ఆ డ్రెస్‌ను ఎంచుకున్నది మాత్రం తానేనని ఐశ్వర్య స్పష్టం చేశారు."ఏదైనా జరుగుతుందేమో అన్న ఆశతో ఆ డ్రెస్ వేసుకున్నాను. నేను స్నానం చేస్తూ మధ్యలోనే వచ్చి డ్రెస్ వేసుకున్నానా.? అని చాలామంది అడిగారు. నిజానికి అదే జరిగింది" అంటూ ఆమె నవ్వుతూ చెప్పుకొచ్చారు. అయితే ఆ డ్రెస్ విషయంలో తనకు సలహాలు ఇచ్చేందుకు స్టైలిస్ట్, స్నేహితులు, మేనేజర్లు అందరూ అక్కడే ఉన్నారని ఐశ్వర్య తెలిపారు. తన స్టైలిస్ట్ మరో చోకర్ వేసుకోవాలని, జుట్టును వదిలేయాలని సూచించారని చెప్పారు. తన స్నేహితులు, మేనేజర్లు కూడా ఆ డ్రెస్ విషయంలో కొన్ని మార్పులు చేయాలని సూచించారని వెల్లడించారు. అయినా చివరకు ఆ డ్రెస్‌ను ఎంచుకున్నది మాత్రం తానేనని ఐశ్వర్య స్పష్టం చేశారు."నాకు వేరే మార్గం లేక కాదు. ఎవరూ నన్ను బలవంతం చేయలేదు. నేనే స్వయంగా ఆ డ్రెస్‌ను ఎంచుకున్నాను. ఇదే ఫ్యాషన్.. దీనిపై నాకు నమ్మకం ఉంది అని అనుకున్నాను" అని ఆమె వివరించారు. అయితే ఆ డ్రెస్ విషయంలో తాను చేసిన తప్పు తనకే ముందుగా అర్థమైందని ఐశ్వర్య చెప్పారు. కారులో వెళ్తున్న సమయంలోనే ఆ విషయం తనకు తెలిసిందని, అయినప్పటికీ ఆ డ్రెస్ తనకు అద్భుతంగా అనిపించిందని నవ్వుతూ చెప్పారు."నాకు వేరే మార్గం లేక కాదు. ఎవరూ నన్ను బలవంతం చేయలేదు. నేనే స్వయంగా ఆ డ్రెస్‌ను ఎంచుకున్నాను. ఇదే



# ఒకే ఒక్క సినిమాతో ఆకట్టుకుంది.. కట్ చేస్తే కనిపించకుండాపోయింది

చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు. అలాగే పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.?ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్ మీడియాలో తన అందాలతో కుర్రకారును కవ్విస్తున్న ఆ చిన్నది ఎవరో కాదు.. తెలుగులో ఒకే ఒక్క సినిమా చేసి పాపులర్ అయ్యింది.. ఆమె పేరు సంయుక్త హెగ్డే . యంగ్ హీరో నిఖిల్ నటించిన కిరాక్ పార్టీ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్

# యూట్యూబ్‌లో ఏశనాగుల సాంగ్ హవా..



న్యాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఒదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్'. ఈ భారీ యాక్షన్ డ్రామా నుంచి ఇటీవల విడుదలైన 'ఏశనాగుల' పాటకు సోషల్ మీడియాలో విశేషమైన ఆదరణ లభిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అందించిన మ్యూజిక్ ఈ జానపద/మాస్ సాంగ్ విడుదలైన కొద్ది గంటల్లోనే యూట్యూబ్‌లో ఇండియా వ్యాప్తంగా నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్ అవుతూ రికార్డు వ్యూస్ సాధిస్తోంది. రాక్‌స్టార్ అనిరుధ్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ రచయిత కాసర్ల శ్యామ్ అందించిన తెలంగాణ జానపద శైలి సాహిత్యం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ప్రభా బంగారిగళ్ల, అద్దుల జంగిరెడ్డిలు పాడిన తీరు ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది..ఈ పాట యూట్యూబ్‌లో రిలీజ్ అయిన వెంటనే నెటిజన్లను, మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుని శరవేగంగా మిలియన్ల కొద్దీ వ్యూస్, లైక్స్ సంపాదిస్తూ సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది. ఇప్పటికే 'దసరా' వంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత నాని, శ్రీకాంత్ ఒడెలా కాంబినేషన్‌లో వస్తున్న రెండవ సినిమా ఇది. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ పాటలో నాని మాస్ అండ్ రస్టిక్ అవతార్ అభిమానులను ఎంతగానో థ్రిల్ చేస్తోంది. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో ఈ పాటలోని మాస్ బీట్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి.మొత్తానికి ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండింగ్ నంబర్ 1 గా నిలిచి, 'ది పారడైజ్' సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచేసింది. ఈ చిత్రం ద్వారా నాని మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# బాక్సాఫీస్ షేక్ చేస్తున్న హనుమాన్ అంశ్.. ఈ సినిమా ప్రొడ్యూసర్ 21 ఏళ్ల అమ్మాయి..

హనుమాన్ అంశ్.. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్న సినిమా ఇది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ ఇప్పుడు బాక్సాఫీస్ షేక్ చేస్తుంది. స్టార్ హీరోహీరోయిన్లు, గ్లామర్ పాటలు లేకపోయినప్పటికీ ఈ సినిమా చూసేందుకు జనాలు బారులు కట్టారు. అయితే సినిమా కథ, కథనం ఒక ఎత్తు అయితే ఇప్పుడు అంతా ఈ మూవీ ప్రొడ్యూసర్ గురించి మాట్లాడుకుంటున్నారు. ఎందుకంటే కేవలం 21 ఏళ్ల అమ్మాయి ఈ చిత్రాన్ని నిర్మించింది. అవును. మీరు విన్నది నిజమే.. 21 ఏళ్ల వయసులో అనుప్రియ నగర్ యూకేలోని బాత్ విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్రం చదవడం నుండి, 2026లో అనూహ్యంగా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచిన ఒక చలన చిత్రాన్ని నిర్మించే స్థాయికి ఎదిగింది. ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితం నుండి ప్రేరణ పొందిన ఆమె తొలి నిర్మాణ చిత్రం 'హనుమాన్ అంశ్'. ఆగస్టు 7న థియేటర్లలో విడుదలై, మొదటి రోజున కేవలం రూ. 10 లక్షల వసూళ్లను సాధించింది. దాదాపు నాలుగు వారాల తర్వాత, సెప్టెంబర్ 2 నాటి నివేదికల ప్రకారం.. ఈ చిత్రం భారతదేశంలో రూ. 72.32 కోట్ల స్థూల వసూళ్లను నమోదు చేసింది. 27వ రోజు తర్వాత దీని నికర వసూళ్లు రూ. 61.38 కోట్లుగా ఉన్నాయి.అనుప్రియ విషయానికి వస్తే.. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన అనుప్రియ.. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక స్విట్జర్లాండ్ లో ఆర్ట్ ఇండస్ట్రీలో ఒక మంచి ఉద్యోగం చేయాలని అనుకుంది. అయితే ఆమె చదువు ఆఖరి సంవత్సరంలో టెక్నాలజీ ప్రపంచాన్ని శాసించిన గొప్ప మహానుభావుల జీవితాలపై పరిశోధన చేయడం స్టార్ట్ చేసింది. చదువు మధ్యలోనే స్టీవ్ జాబ్స్ జీవిత చరిత్రను లోతుగా అధ్యయనం చేసింది. స్టీవ్ జాబ్స్ కు భారత్ లోని నీమ్ కరోలీ బాబాతో ఉన్న ఆధ్యాత్మిక అనుబంధం, ఆయన ఉత్తరాఖండ్ లోని కైంచి ధామ్ సందర్శించిన విషయాల గురించి తెలుసుకుంది. అయితే ఒక విదేశీ వ్యాపార దిగ్గజం ద్వారా మన భారతీయ ఆధ్యాత్మిక వేత్త గురించి తెలుసుకోవడం ఏంటీ అనే ఆలోచనలో





# బిగ్‌బాస్‌లో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే హోస్ట్ ఎవరో తెలుసా? నాగార్జుననే మించి పోయాడుగా

బిగ్ బాస్.. భారతీయ టెలివిజన్ చరిత్రలో అత్యంత ప్రజాదరణ పొందిన రియాలిటీ షోలలో ఇది కూడా ఒకటి. ఇండియాలో మొదట హిందీలో మొదలైన ఈ షో ఆ తర్వాత అన్ని ప్రధాన భాషల్లోకి వచ్చేస్తోంది. ప్రస్తుతం తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, బెంగాలీ భాషల్లో ఈ రియాలిటీ షో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. కాగా బిగ్ బాస్ రియాలిటీ షో విషయానికి వస్తే హోస్ట్ లు కేవలం వీకెండ్ లోనే కనిపిస్తారు. అయినా ఈ రియాలిటీ షోకు వారే వెన్నెముక అని చెప్పవచ్చు. హౌస్ లో కంటెస్టెంట్స్ చేసే తప్పొప్పులను ఎప్పటికప్పుడూ వారికి తెలియజేస్తూ షోను రక్తికట్టిస్తుంటారు హోస్ట్ లు. అవసరమైతే కంటెస్టెంట్లకు కఠిన శిక్షలు కూడా వేస్తుంటారు. ప్రస్తుతం తెలుగు బిగ్ బాస్ కు అక్కినేని నాగార్జున హోస్ట్ గా వ్యవహరిస్తున్నాడు. అలాగే తమిళంలో విజయ్ సేతుపతి, కన్నడలో కిచ్చా సుదీప్, మలయాళంలో మోహన్ లాల్, బెంగాలీలో సౌరవ్ గంగూలీ బిగ్ బాస్ షోలకు హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు. కాగా నుంచి బిగ్ బాస్ కొత్త సీజన్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో హోస్ట్‌ల రెమ్యునరే షన్ మరోసారి తెర మీదకు వచ్చింది. వారి రెమ్యునరేషన్లు ఎలా ఉంటాయి? ఏ హోస్ట్ ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడన్నదానిపై చర్చ జరుగుతోంది.

కాగా రెమ్యునరేషన్ విసయంలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ అగ్రస్థానంలో ఉన్నాడట. ఆ తర్వాత తమిళ స్టార్ విజయ్ సేతుపతి, మూడో ప్లేసులో టాలీవుడ్ కింగ్ నాగార్జున ఉన్నారట. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ ఒక్కో వీకెండ్ ఎపిసోడ్‌కు రూ. 15 కోట్లకు పైగా తీసుకుంటున్నారని, ఓవరాల్ గా ఒక సీజన్ కు రూ. 125 కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నట్లు సమాచారం.

ఇక తమిళ బిగ్‌బాస్ కోసం విజయ్ సేతుపతి సుమారు రూ. 75 కోట్ల నుంచి రూ. 80 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దక్షిణాదిలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకుంటోన్న బిగ్ బాస్ హోస్ట్ మక్కల్ సెల్వనే అని తెలుస్తోంది. ఇక బిగ్ బాస్ తెలుగు షో కోసం నాగార్జున రూ. 35 కోట్ల నుంచి రూ. 40 కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నారట.ఇక మలయాళం బిగ్ బాస్ షో కోసం సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు సుమారు రూ. 30 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుతున్నట్లు తెలుస్తోంది. అలాగే కన్నడ బిగ్‌బాస్ హోస్టింగ్ కోసం కిచ్చా సుదీప్ సుమారు రూ. 20 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నారట. ఇక టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈసారి మొదటి సారిగా బిగ్ బాస్ బెంగాలీ షోకు హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ఆయనకు సంబంధించిన డీల్ విలువ కూడా భారీగానే ఉందని సమాచారం. నాలుగేళ్ల ఒప్పందానికి సుమారు రూ. 125 కోట్ల వరకు డీల్

# ఊహించని ట్విస్ట్.. డాన్సర్స్ అసోసియేషన్ టెంపరరీ ప్రెసిడెంట్‌గా రఘు మాస్టర్



డాన్సర్స్ అసోసియేషన్ వివాదం కీలక మలుపు తిరిగింది. రఘు మాస్టర్‌ను టెంపరరీ ప్రెసిడెంట్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. ఆ తర్వాత రఘు మాస్టర్ మాట్లాడుతూ.. డాన్సర్, మాస్టర్ కాదు.. ఇక్కడ అందరూ మెంబర్స్.. మనకు యూనియన్ కావాలి.. అది ముందుకెళ్లాలి. సుమలత గారితో మాట్లాడినపుడు కూడా ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటున్నామా లేదా.. ఏం జరుగుతుందనేది మనం అందరికీ చెప్తున్నామా లేదా అనేది అడిగాను అని అన్నారు. అలాగే అందరికీ వైరల్ అయింది ఏంటంటే.. వాళ్లకు ఫెడరేషన్ సపోర్ట్ లేదనే ప్రెస్ నోట్ రిలీజ్ చేసినపుడు మీరు ఇచ్చే హామీ ఏంటి...? అని ప్రశ్నించారు రఘు. సుమలత చేసే పనులు నాకు నచ్చుతాయి.. కానీ అందరితో ఉంటూ ట్రాన్స్‌పరెంట్‌గా ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.. ఇక్కడికి ఇన్‌ఫ్లూయెన్స్ అయి ఎవరూ రాలేదు.. ఇది మిస్ యూజ్ కాకుండా దీన్ని త్వరగా ముందుకు తీసుకెళ్లేలా నేను వచ్చాను అన్నారు. అలాగే నేను ప్రెసిడెంట్‌గా పోటీ పడుతున్నానని అనుకున్నారు కానీ అలా రాలేదు ఇక్కడికి.. నేనైనా శేఖర్ అయినా, జానీ వచ్చినా సరే ఎవరైనా యూనియన్ కోసమే పని చేయాలి.వేజెస్ ప్రాబ్లమ్‌లో మనల్ని పక్కన బెడుతున్నారు.. ఇదే

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.